రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ట్రాక్టర్ ఢీకొని చిన్నారి మృతి

మేడ్చల్, జనవరి 2, ప్రభాతవార్త ఃి

ట్రాక్టర్ ఢీకొని అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద నివాసం ఉంటున్న లక్ష్మణ్ కూతురు ఆద్య (3) మంగళవారం మద్యాహ్నం ఇంటి ముందు ఆడుకుంటున్నది. అదే సమయంలో వాటర్ ట్యాంకర్‌తో వస్తున్న ట్రాక్టర్ అతి వేగంగా వచ్చి చిన్నారిని కొట్టడంతో అక్కడి కక్కడే మృతి చెందింది. ట్రాక్టర్ డ్రైవర్ దనావత్ నాగేష్ అతి వేగం, అజాగ్రత్తతో నడుపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

ప్రజల వద్దకే పరిపాలన..

ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్,జనవరి 02, ప్రభాతవార్త:

ప్రజల వద్దకే పరిపాలన అనే విధంగా చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నాయకులు, అధికారులు ప్రజల వద్దకే వచ్చి దర ఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మం గళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్వ హించిన ప్రజా పాలన కార్యక్రమం వార్డు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను అందించడం జరుగుతుందన్నారు. ఒక్కటే దరఖాస్తు తో అన్ని గ్యారెంటీలకు దరఖాస్తు చేసు కోవచ్చని సూచించారు. రేషన్ కార్డుల కోసం తెల్ల కాగితంపై దరఖాస్తులు రాసి ఇ వ్వాలని అన్నారు. ముందుగా అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించిన పిదప మిగతా పథకాలను అమలు పరచనున్నట్లు తెలిపారు. రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉన్న సమస్యలను తీరుస్తానని తెలిపారు. అన్ని పథకాలను ఇంటిం టికి అందించే పూర్తి బాధ్యత తనదేనని, వచ్చే ఐ దు సంవత్సరాలలో 24 గంటలు ప్రజలకు అం దుబాటులో ఉండి గ్యారంటీ పథకాలతో పాటు వికారాబాద్ నియోజకవర్గంలో అవసరం మేరకు అబివృద్ధి ప ులు చేపట్టడం జరుగుతుందని అన్నా రు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు అనంతగిరి గుట్ట ు ఈకో టూరిజం క్రింద 200 కోట్ల నిధులతో అభివృద్ధి పరస్తామని హామీ ఇచ్చా రు. ఇప్పటికే కోటిపల్లి ప్రాజెక్టు వద్ద బోటింగ్ సదుపాయం కల్పించి యువతకు ఉపా ధి కల్పించడం జరిగిందని, దీనితో పాటు వికారా బాద్‌లో టెక్స్ టైల్స్ పార్క్ తీసుకువచ్చి 4,000 మంది మహిళలకు, మరిన్ని పరిశ్రమలను స్థాపిం చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా నని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీలు అందే విధంగా ఒకే ఒక దరఖాస్తును సులువుగా రూపొందించడం జరిగిందన్నారు. దరఖాస్తులో తప్పులు దొరలకుండా నింపాలని సూచించారు. జిల్లాలోని 566 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీలలో గల 97 వార్డులలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా దరఖాస్తులను స్వీకరించడం జరు గుతుందన్నారు. ఏదైనా కారణం వల్ల గ్రామ సభలో దరఖాస్తు చేసుకోకుంటే ఈనెల ఆరవ తేదీ వరకు సంబంధిత మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు దరఖాస్తులను అందజేయొచ్చని తెలి పారు. ఇప్పటికే లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని సూ చించారు. ప్రజాపాలన ఉద్దేశం నిస్సహాయకులకు సహాయం అందించడమేనని, చివరి వరుసలో ఉన్న పేదవారికి సంక్షేమ పథకాలు అందించి నప్పుడే ఈ జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంద ని తెలిపారు. జిల్లా కలెక్టర్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజల నుంచి నేరుగా దర ఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్‌పర్సన్ శంషాద్ బేగం, వార్డు కౌన్సిలర్ మురళి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన లబ్ధిదారులు

ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-తూంకుంట మున్సిపాల్టీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

తూంకుంటలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ధరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న కమిషనర్, అధికారులు, తదితరులు

శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూం కుంట మున్సిపాల్టీలోని 6వ వార్డులో, దేవరయాంజాల్‌లోని 13వ వార్డులో ప్రజా పాలన ఆరు గ్యారంటీ పథకాల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి పరిశీలించా రు. అదే విధంగ ప్రజా పాలన వార్డులలో సభలను క్షేత్రస్థాయిలో ఆయన సందర్శించి పరిశీలించారు. ధరఖాస్తులను అందుబాటులో పెట్టారా, ధరఖాస్తులను వలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా. కౌంటర్లు ఎన్ని ఏర్పాటు చేశారు. త్రాగునీరు, కుర్చీలు వంటి సౌకర్యాలు కల్పించారా, ప్రజలకు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అనే వాటిని అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు అధికారులకు చేశారు. ఇప్పటి వరకు ఎక్కువగ ఏ పథకానికి ధరఖాస్తులు ఎక్కువగ చేసుకున్నారని అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ధరఖాస్తు ఫారంలో నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై కూడ సమర్పించే ప్రతి ధరఖాస్తును స్వీకరించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపల్‌లోని ప్రతి వార్డులో డిసెంబరు 28నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాల న కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు.గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసిన కౌంట ర్లలో ప్రజల నుంచి ధరఖాస్తు పత్రాలను స్వీకరించటం జరుగుతుందన్నారు. ధరఖాస్తు పత్రాలకు ఎలాంటి కొరత లేదని, అవసరమైన ప్రాంతాలలో ధరఖాస్తు ఫారాలను మరిన్ని ఇచ్చే విధంగ చర్యలు తీసుకున్నామన్నారు. ధరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే ఉచితంగ ఇస్తుందని, బయట డబ్బులు పెట్టి కొనుగోలు చేయవద్దని ప్రజలకు ఆయన సూచించారు. ధరఖాస్తు పత్రంలో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు సహా అన్ని వివరాలను నింపి ఇవ్వాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించే 8రోజుల పాటు వచ్చిన ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు కంప్యూటరైజ్, డిజిటలైజ్ చేస్తా మన్నారు. ధరఖాస్తులను డిజిటలైజ్ చేస్తున్నపుడు తప్పుడు వివరాలు ఉన్నపుడు సమస్య తలెత్తుతుందని, అందుకే ధరఖాస్తు పత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేయాలని ప్రజలకు సూచిం చారు. ధరఖాస్తుల స్వీకరణ కోసం వృద్దులు, మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్, పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త :

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సైబరాబాద్ పోలీసు కమీ షనర్ అవినాస్ మహంతి,ఐపీఎస్ సైబరాబాద్ పోలీసు సిబ్బందితో కలిసి సైబ రాబాద్ పోలీసు కమీషరేట్ ఆవరణలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... నూతన సంవత్సర వేడుకల్లో సైబరాబాద్ లిమిట్స్‌లో ఎలాంటి ఆపశ్రుతులు జరగకుండా జీరో యాక్సిడెంట్‌గా నిలిచిందన్నారు. మానవ వనరులు, ఇతర వనరులను పూర్తిస్థాయిలో ప్రజా సేవకు ఉపయోగించాలన్నారు. ఉద్యోగులు తాము నిర్వర్తి స్తున్న విధులపట్ల పూర్తి నిబద్ధత, అంకిత భావం కలిగి ఉండాలన్నారు. జూని యర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఎస్పి ర్యాంక్ అధికారి వరకు తమ నిధు ప్రాముఖ్యతను గుర్తించి శ్రద్ద, అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ వేడుక ల్లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్,సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ నారాయణనాయక్, ఐపీఎస్,బాలానగర్ డీసీపీ శ్రీనివా స్‌రావు, ఐపీఎస్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, ఐపీఎస్, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి,మేడ్చల్ డీసీపీ శబరీష్,ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ రవి చందన్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాల్, ఐసీఎస్, మాదాపూర్ ఏడీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీ ఎస్‌డబ్ల్యూ, ఏడీసీపీ శ్రీనివాస్‌రావు, ఇతర ఏడీసీపీలు, ఎసీపీలు, సీఏపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏవో అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్‌లు, ఆర్ఐలు,సెక్షన్ సిబ్బంది, పోలీసులు, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

దూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

-రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవికి వినతి

కొడంగల్,జనవరి 2ప్రభాతవార్త

దూప దీప నైవేద్య అర్చకులకు(డిడిఎన్ఎస్) కనీస వేతనంతో ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవికి డిడిఎన్ఎస్ సంఘం జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారి వినతిపత్రం అందించారు. మంగళవారం శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చే సిన అమెకు డిడిఎన్ఎస్ అర్చకులు విజ్ఞప్తి చేస్తు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.అర్చకులకు వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారని,ప్రతి నెల 5వ తేదిలోపు సమయానుకూలంగా వేతనాలు అందించేందుకు చర్యలు తీసుకో వాలని కోరారు.అర్చకులకు హెల్త్‌కార్డులు అందించాలని,అర్చక వెల్ఫేర్ ఫండ్ గ్రాంట్ ప్రతి దూప దీప నైవేద్య అర్చకులకు వర్తింపజేయాలని అలాగే ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరీ చేయాలని కోరారు.అర్చకులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు,స్వంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు.పెద్ద దేవాలయాల్లో అర్చకులకు ఉచిత దర్శనం అందిం చేందుకు చర్యలు తీసుకోవాలని,అర్చకుల కుటుంబాల వృద్ధికి తోడ్పాటునందిం చాలని కోరారు.కార్యక్రమంలో డిడిఎన్ఎస్ అర్చకులు పాల్గొన్నారు.

శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులతో మాట్లాడుతున్న ఆర్థిక కార్యదర్శి

కంకర పరిచారు.. రోడ్డు మరిచారు

- ఆర్టీసీ కాలనీ మజీద్ రోడ్డులో అవస్థలు పడుతున్న ప్రజలు

- నెల దాటిన సీసీ రోడ్డుకు నోచుకొని రహదారి

- ఇదీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? లేక అధికారుల పర్యవేక్షణ కరువైందా?

షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :

మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా మార్చడానికి నిధులు మంజురైనా అ రహదారి అభివృద్ధికి నోచుకోవడం లేదు... ఎన్నికల కంటే ముందు ఈ దారిని సీసీ రోడ్డుగా మార్చడానికి చదును చేసి కంకర పరిచారు... అనంతరం సీసీరోడ్డు వేయడం మరిచారు. నెల రోజులుగు గడుస్తున్న ఈ రహదారికి మోక్షం ల భించడం లేదు. ఎన్నికల ముందు ఏదో అడావిడిగా రోడ్డును చదును చేసి కంకర పరిచి వెళ్లిపోయారు. దీంతో అటూ పాదచారులు... ఇటూ వాహన దారులు ఈ రహదారిలో వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొం ది. రహదారిని అభివృద్ధి చేయాల్సిన కాంట్రాక్టర్ ఈ రహదారిని మర్చిపో యారా లేక అధికారుల పర్యవేక్షణ కరువైదా అంటూ కాలనీ వాసులు తిక మకపడుతున్నారు. కంకర పరిచి నెల రోజులు గడుస్తున్నా ఈ రహదారిని ఎందుకు సీసీ రోడ్డుగా మార్చలేకపోతున్నారని పలువురు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు తారుమారు కావడంతో రహదారి నిర్మా ణాన్ని గాలికి వదిలేసినట్లు అయిందని పలువురు కాలనీ వాసులు వాపోతు న్నారు. అధికారులు నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరించడం కాంట్రాక్ట్ తీసుకు న్న కాంట్రాక్టర్ అటుపక్క చూడకపోవడం విడ్డూరంగా ఉంది. చిన్నారులు సహితం ఈ రహదారిలో నడవలేక కింద పడి దెబ్బలు తగిలించుకుంటు న్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబం ధిత అధికారులు ఈ రహదారి గురించి పట్టించుకోని వెంటనే సీసీ రోడ్డును వేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మూడు రోజుల్లో వేయిస్తాం...

ఈ రోడ్డు విషయమై సంబంధిత కాంట్రాక్టర్‌ను చరవాణిలో వివరణ కోరగా కొన్ని అనువార్య కారణాల వల్ల ఆలస్యం అయిందని మరో రెండు మూడు రోజుల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆయన ఆయన వివరించారు.

పెట్రోల్ బంకుల వద్ద వాహనాదారుల భారీ క్యూ

పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం బారులు తీరిన వాహనాదారులు.

-జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు

-ఉదయం నుంచే బంకుల వద్ద భారీగా క్యూకట్టిన కార్లు ద్విచక్రవాహనదారులు

-కొన్ని పెట్రోల్ బంకుల్లో డీజిల్,పెట్రోల్ ఉన్న నోస్టాక్ వేసిన బంకుల యజమానులు

-వాహనదారుల నుంచి భారీగా విమర్శల వెల్లువ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

హైదరాబాద్,జనవరి 2 ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా ఆయిల్ ట్యాంకర్ల యజ మానులు సమ్మెకు పిలుపునివ్వడంతో మంగళవారం ఉదయం నుంచే పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం బారులు తీరారు.దీంతో బం కుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం బంకుల వద్ద గంటల తరబడి క్యూలైన్‌లో ఉండ డం, మరికొన్ని పెట్రోల్ బంకుల్లో సా యంత్రం 3 గంటలకే నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చారు. పెట్రోల్, డీజిల్ కోసం ద్విచక్రవాహనాలు,కార్లు, భారీ వాహనా లు కూడా బంకుల వద్దకు రావడంతో ప లు రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తిం ది. శివారు ప్రాంతాలైన రంగారెడ్డి జిల్లాల లో మరో వారం రోజుల పాటు పెట్రోల్, డీజిల్ బంకులు మూసివేస్తారన్న ప్రచారం కొనసాగడంతో వేలాదిమంది వాహనదారు లు పెట్రోల్, డీజిల్ కోసం వాహనాలతో పాటు డబ్బాలు తీసుకుని బంకుల వద్దకు చేరుకోవడంతో ఒక్కసారిగా పెట్రోల్ బం కుల వద్ద తొక్కిసలాటల మారింది.కేంద్ర ప్రభుత్వం న్యాయ సంహితచట్టం తేవడం తో ఆయిల్ ట్యాంకర్ల యజమానులు ,డ్రైవర్లు సోమవారం సాయంత్రం నుంచే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మెరుపు స మ్మెకు దిగారు. అందులో భాగంగానే తెలంగాణలో కూడా ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు సమ్మెకు దిగడంతో పెట్రోల్,డీజిల్ దొరకదనే ప్రచారం ఒక్కసారిగా రావ డంతో అందరూ కూడా పెట్రోల్, డీజిల్ కోసం పోటాపోటీగా దూసుకు రావడంతో బంకుల వద్ద ఏర్పడిన ఉద్రిక్తతను దృష్టి లో పెట్టుకుని స్థానికంగా పోలీస్ స్టేషన్‌ల పరిదిలోని పోలీస్ అధికారులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా పెట్రోల్, డీజిల్ సరఫరా చేయించారు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ పూర్తి కావడంతో నోస్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి బంకుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. ట్రక్కు డ్రైవర్లు సమ్మెకు దిగుతున్నారనే ప్రచారం గత రెండు రోజు లుగా జరుతున్నప్పటికి సోమవారం రాత్రి నుంచే కొన్ని రాష్ట్రాల్లో మెరుపు సమ్మె కొనసాగడంతో రంగారెడ్డి జిల్లాలోని ఇబ్ర హింపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, శంషాబాద్,తుక్కుగూడ, షాద్‌నగర్, చేవె ళ్ల, ఆమన్‌గల్, కడ్తాల్, కందుకూర్ తదిత ర ప్రాంతాల్లోని ఇండియన్, హెచ్‌పి, భారత్ ఇతర ఆయిల్ కంపెనీలకు చెందిన బంకుల్లో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ ఆయిపోవడంతో గంటల తరబడి బంకుల వద్ద నిల్చున్న పెట్రోల్, డీజిల్ దొరకపోవడంతో వేలాదిమంది వెనుదిరగా ల్సి వచ్చింది. ఇది ఇలా ఉండగా తెలం గాణ రాష్ట్ర ట్యాంకర్ల అసోసియేషన్ అధ్య క్షులు రాజశేఖర్ మాత్రం సమ్మె విరమిం చామని,ఎలాంటి అసత్య ప్రచారాలు నమ్మొద్దని తెలియజేశారు.

భూగర్భ వంతెన నిర్మాణ స్థలాలను పరిశీలించిన డాక్టర్ లక్ష్మణ్

అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద భూగర్భ వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపి డాక్టర్ లక్ష్మణ్ తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:

వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉమ్మడి ఘట్‌కేసర్ మండలంలో పలుచోట్ల నిర్మిం చదలిచిన భూగర్భవంతెన నిర్మాణ స్థలాలను స్థానిక బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి రాజ్యసభ సభ్యుడు బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ పరిశీ లించారు. మంగళవారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరాస్తా, శివారెడ్డి గూడ చౌరాస్తా, మండలంలోని అంకుశాపూర్, అవుశాపూర్ భూగర్భ వంతెన స్థలాలను రాజ్యసభ సభ్యుడు పరిశీలించారు. ఇటీవల ఎంపీ వై. సుదర్శన్ రెడ్డి వరంగల్ జాతీయ రహ దారిపై పలుచోట్ల భూగర్భ వంతెనలు లేకపోవడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను కేంద్రంలోని బీజేపీ నాయకత్వ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ సూచన మేరకు సంబంధిత అధికారులు ఒక దఫా భూగర్భ వంతెన స్థలాలను పరిశీలించి అనుమ తులు తెలిపారు. నిర్మించదలిచిన భూగర్భ వంతెన స్థలాలను రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకుడు వై. సుదర్శన్ రెడ్డితో కలిసి మొదట అన్నోజిగూడలోని ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద భూగర్భ వంతెన నిర్మాణం చేపట్టాల్సిన స్థలాన్ని పరిశీలించారు. భూగర్భ వంతెన నిర్మాణ ఆవశ్యకతను బీజేపీ నేత ఎంపీతో పాటు మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డిలు రాజ్యసభ సభ్యుడికి వివరించారు. అనంతరం ఘట్‌కేసర్ మండలంలోని అంకుశాపూర్, అవుశా పూర్‌లలోని భూగర్భ వంతెన స్థలాలను చూపించారు. స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు రోడ్డుకు అటు ఇటుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా భూగర్భ వంతెన నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు స్థానిక కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, నానావత్ బిక్కు నాయక్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కరుణాకర్, పోచారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సురేశ్ నాయక్, అవుశాపూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరిమశ్చేందర్ రెడ్డి, ఎంపీటీసీ కె. శోభారె డ్డి, అచ్చిని నర్సింహా, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, బీజేపీవైఎం ఉపాధ్యక్షుడు శివనాయక్, గుండె నరేశ్, అజయ్ యాదవ్, కాంగ్రెస్ నాయకుడు సారాగల్ల రమేశ్ ముదిరాజ్, టీడీపీ మండల అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిపి రవిగుప్తాను కలిసిన సూర్యనారాయణ

డిజిపి రవిగుప్తకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూర్యనారాయణ

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు శిష్టా సూర్యనారాయణరావు (బొట్టు సూరి) మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిజిపిని కలిశారు. హైదరాబాద్‌లోని డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో సూర్యనారాయణ రావు డిజిపి డి.రవిగుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూరి డిజిపిని కోరినట్లు తెలిపారు.

మేడ్చల్ మండలంలో ప్రజా పాలన

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో ధరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

మేడ్చల్, జనవరి 2. ప్రభాతవార్త ఃి
మేడ్చల్ మండలంలో గ్రామాల్లో మంగళవారం అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని లింగాపూర్, కోనాయిపల్లి గ్రామాల్లో ఎంపిడిఓ పద్మావతి పర్యవేక్షణలో, రాజబొల్లారం గ్రామంలో తహసీల్దార్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రజలు ధరఖాస్తు చేసుకున్నారు. అదే విధంగా మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాటీలల్లో వార్డు వారుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో మున్సిపల్ కమిషనర్లు త్రిలేశ్వర్ రావు, రాముల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శేఖర్, లక్ష్మీ సంజీవ, మున్సిపాలిటీల కౌన్సిలర్లు, గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, ఏఓ అర్చన, ఎంఈఓ వసంత, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

.మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపిన కొర్రెముల బీఆర్ఎస్ నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు యెరుకల దుర్గారాజు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సిహెచ్. మల్లారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దుర్గారాజు గౌడ్‌తో పాటు కోళ్ల యాదగిరి, బాబు తదితరులున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్‌మునిషాను కలిసిన వినోద్‌కుమార్

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ మునిషాతో వినోద్‌కుమార్ తదితరులు

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్‌గా నియమితులైన దీపదాస్‌మునిషాను ఘట్‌కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ కలిశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రధానకార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్ నేతృత్వంలో దీపాదాస్‌మునిషాను మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి అజయ్, భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలోని ఛాంబర్‌లో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న దృశ్యం

శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త
శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిపి ఛాంబర్‌లో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను అధికారులు, సిబ్బంది జరుపుకున్నారు. మంగళవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బందితో కలిసి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు నూతన సంవత్సరం సందర్భంగ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీనిలో మండల పరిషత్ సూపరిండెంట్ సంపత్‌కుమార్, పాల్గొన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు ఎంపిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ షాక్‌తో ఒగ్గు కళాకారుడు మృతి

షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో ఓ ఒగ్గు కళాకారుడు మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. షాబాద్ ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు శివకుమార్(50)మృతి చెందాడు. షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెల్లి గ్రామానికి చెందిన కందివనం మల్లేష్‌గౌడ్ తన ఇంటి వద్ద ఎల్లమ్మ కళ్యాణం నిర్వహించారు. ఒగ్గు కథ కళాకారుడు శివకుమార్ తన బృందంతో మైక్‌తో కథ చేప్పేందుకు మౌత్‌పిసు తీసుకోగా దానికి విద్యుత్ షాక్ వచ్చి శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామం వద్ద గల పెట్రోల్ బంకుల్లో వాహనాలతో కిక్కిరిసిపోయిన జనాలు

ఘట్‌కేసర్ పెట్రోల్‌బంకులో బారులు తీరిన వాహనాలు

పెట్రోల్ బంక్‌ల వద్ద బారులుతీరిన వాహనదారులు

పెట్రోల్ బంకులకు పోటెత్తిన వాహనదారులు

-పలు పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు

మేడ్చల్ మండలంలో..
మేడ్చల్, జనవరి 2. ప్రభాతవార్త ఃి వాహనాల డ్రైవర్లు సమ్మే చేస్తున్నారనే విషయం పెద్ద ఎత్తున ప్రచారం కావడంతో పెట్రోల్ బంకుల్లో ఇందనం దొరకదని వార్త వెలువడటంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్దకు పరుగులు తీయడంతో వాహనాల రద్దీతో బంకులు కిక్కిరిసిపోయాయి. మేడ్చల్ మండలంలోని ఏ బంకుల్లో చూసినా మంగళవారం సాయంత్రం జనాలతో నిండిపోయాయి. దీంతో కొన్ని బంకుల్లో పెట్రోల్, డిజిల్ స్టాక్ అయిపోవడంతో బంద్ చేసి నో స్టాక్ బోర్డులు పెట్టారు. మేడ్చల్ పట్టణంలో వాహనాలు క్యూలైన్ కట్టి గంటలు గంటలు నిలబడి పెట్రోల్ పోయించుకున్నారు. పెట్రోల్, డిజిల్ అయిపొతుంది, మరో రెండు మూడు రోజులు దొరకడదే ప్రచారం కావడంతో మండలంలోని గ్రామాల్లో ఉన్న చిన్నపాటి బంకుల వద్ద వాహనదారులు తరలివెళ్లారు. దీంతో గ్రామాల బంకులు కూడ వాహనాలతో నిండిపోయాయి.

ఘట్‌కేసర్ మండలంలో..
ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త: ఇంధనట్యాంకర్ల సమ్మెతో పెట్రోల్ కొరత ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన భారత న్యాయ సంహిత చట్టంలో హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి జైలు శిక్షను భారీగా పెంచింది. దీనికి నిరసనగా ఇంధన ట్యాంకర్ల డ్రైవర్లు సోమవారం ఆందోళనకు దిగారు. దీంతో హైదరాబాద్ పరిసరాల్లోని పెట్రోల్ బంకులకు ఇంధన సరఫరా నిలిచిపోయింది. దీంతో ఘట్‌కేసర్‌లోని ఐదు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడగా వాహనదారులు ఇంధనం కోసం జాతీయరహదారిపై వరకు బారులు తీరారు. ఎట్టకేలకు కేంద్రం ట్యాంకర్ల అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరుపగా డ్రైవర్లు ధర్నా విరమించడంతో చర్లపల్లి నుంచి ఇంధనం నింపుకొని ట్యాంకర్లు బయలు దేరాయి. కాగా బంకుల్లో పెట్రోల్ అయిపోవడంతో ఇంధనం వచ్చేంత వరకు వాహనదారులు బంకుల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది.

షాబాద్ మండలంలో..
షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : మోటార్ వాహనాల చట్ట సవరణను నిరసిస్తూ తెలంగాణలో ఆయిల్ ట్యాంకర్ల యజమానుల ధర్నా చేపట్టడంతో వాహనదారులు మంగళవారం షాబాద్ మండలంలోని పెట్రోల్ బంక్‌లకు పరుగులు తీశారు. మూడు రోజుల పాటు సమ్మె ఉండొచ్చనే నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ పోసుకునేందుకు బారులు తీరారు. ఆయిల్ ట్యాంకర్ల యాజమానులు సాయంత్రం ధర్నా విరమిస్తున్నట్లు తెల్పడంతో వాహనదారులు కాస్తా ఊపిరిపీల్చుకున్నారు.

పెట్రోల్ కోసం బంకుల్లో రద్దీగా ఉన్న వాహనాదారుల దృశ్యం

చేవెళ్ల మండలంలో...
చేవెళ్ల, జనవరి 2 ప్రభాతవార్త : చేవెళ్లలోని పలు పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు వెలిశాయి. దీంతో మంగళవారం స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో వాహనాదారుల రద్దీ పెరిగింది. స్టాక్ లేదంటూ పలు పెట్రోల్ బంకులను వాటి యజమాన్యాలు మూసివేశారు. పెట్రోల్ ట్యాంకర్ల సమ్మె కారణంగా ఈ సమస్య ఏర్పడింది. ఈ నేపథ్యంలో పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెరిగింది. అసత్య ప్రచారాలతో చేవెళ్ల మండల కేంద్రంలోని పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కోసం భారీగా వాహనాదారులు క్యూలైన్‌లో బారులు తీరారు. పెట్రోల్ ట్యాంకర్లల సమ్మె ఉందనే అనుమానంతో చాలా మంది వాహనాదారులు ముందస్తుగా పెట్రోల్, డీజిల్ వేయించుకోవడానికి పెట్రోల్ బంకుల వద్ద భారీగా బారులు తీరారు. దీంతో అందరికి ఇబ్బందులు పడుతూ, అయోమయానికి లోనైయ్యారు. కాగా బంకుల్లో బంద్ అనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో సంబంధిత అధికారులను అడగగా అసత్య ప్రచారాలను నమ్మకండి అంటూ మంగళవారం సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీచైర్మన్

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని అభయహస్తం ధరఖాస్తులను స్వీకరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హజరై ప్రజల నుంచి అభయహస్తంలో మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మఇళ్లు, రైతుభరోసా ధరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఘణాపూర్, లింగాపూర్, ఫకీర్‌టెక్యా, వినాయకనగర్, మోడీకాలనీ, పవర్‌గ్రిడ్ కాలనీల ప్రజలు ధరఖాస్తులను అందజేశారు. ఘట్‌కేసర్ మండలంలో 5 గ్యారెంటీల వివిధ పథకాలకు మొత్ం 1,999 ధరఖాస్తులు రాగా ఇతర సమస్యలపై 554 వినతులు అందాయని ఎంపిడిఓ అరుణ తెలిపారు. ఈకార్యక్రమంలో కీసర ఆర్‌డిఓ రాజేశ్‌కుమార్, ఘట్‌కేసర్ నాయబ్‌తహశీల్దార్ సందీప్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, వార్డు సభ్యులు భాస్కర్, పద్మ, శోభ, శ్వేత, పవన్‌నాయక్, కోఆప్షన్ సభ్యులు సురేశ్ నాయక్, ఇన్నారెడ్డి, లత, మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యులు శంకర్‌గౌడ్, నర్సింహ్మ, అనిత, రాణి, నాయకులు రాజుగౌడ్, గోవర్దన్ గౌడ్, చందర్‌సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘణాపూర్‌లో ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

రూ.15 లక్షలతో 2బిహెచ్‌కె ఇళ్లకు విద్యుత్ సరఫరా

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
మైసమ్మగుట్టకాలనీ వద్ద డబుల్‌బెడ్‌రూమ్ లబ్దిదారులకు మున్సిపల్ నుంచి రూ. 15 లక్షలు వెచ్చించి విద్యుత్‌సరఫరాను అందించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యాయాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్ట కాలనీ వద్ద నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను ఆమె ప్రారంభించారు. మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్‌లతో కలిసి మీటర్లను ప్రారంభించి అందుబాటులోకి తీసుకువచ్చారు. మున్సిపల్ నుంచి రూ.15 లక్షలు కేటాయించి 11 కెవి తీగలు, విద్యుత్ మీటర్లు, వైరింగ్ తదితర పనులు పూర్తి చేసి లబ్దిదారుల సౌకర్యార్థం మీటర్లను ఏర్పాటు చేశామని, నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఏఇ సతీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మైసమ్మగుట్టకాలనీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు విద్యుత్ మీటర్లను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

2బిహెచ్‌కె కాలనీలో నీటి సమస్యలు తీర్చాలి

మైసమ్మగుట్ట కాలనీలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద సమస్యలు తెలుసుకుంటున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లోని గట్టుమైసమ్మకాలనీలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయంలో నెలకొన్న విద్యుత్, నీటి సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ అబ్బుసాని యాదగిరియాదవ్ డిమాండ్ చేశారు. డబుల్‌బెడ్‌రూమ్ కాలనీని మంగళవారం ఆయన కౌన్సిలర్లు, నాయకులతో కలసి సందర్శించి లబ్దిదారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరెంట్ సమస్యపై ఆయన ఏఇ సతీష్‌కు ఫోన్ చేసి మాట్లాడగా ట్రాన్స్‌ఫార్మర్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని హమీ ఇచ్చారని తెలిపారు. ఇక్కడ సమస్యలను మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీకి తెలియజేయగా నీటి సమస్యను తీర్చుతామని ఆయన తెలియజేశారని పేర్కొన్నారు. కౌన్సిలర్లు మల్లేశ్, రవీందర్, మాజీ వార్డుసభ్యులు దేవేందర్, చిత్తారియాదవ్, రహిముద్దిన్, నాయకులు అబ్దుల్‌ఖయ్యూమ్, శ్రీనివాస్‌గౌడ్, నురేశ్, సుధాకర్, ప్రవీణ్‌యాదవ్, అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త
కొల్తూర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిదిలోని కొల్తూర్‌లోని స్వామి వివేకనంద విగ్రహం వద్ద రోడ్డు ప్రమాద సంఘటన జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామంలో నివాసం ఉంటున్న పుల్కంటి సంజీవ్ (37) రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రాంతం నుంచి కొల్తూర్ గ్రామానికి పుల్కంటి సంజీవ 11ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం వచ్చి జీవనం సాగిస్తున్నారు.ఎంపిఎన్ఎల్ ఎంటర్ ప్రైసెస్ అనే కాంట్రాక్టర్ వద్ద ఆయన పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే సోమవారం సాయంత్రం పనిముగించుకుని శామీర్‌పేట నుంచి కొల్తూర్ గ్రామానికి వస్తుండగ కొల్తూర్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మారుతి కారు అతివేగంగ వస్తూ బైక్‌ను ఢీకొట్టటంతో పుల్కంటి సంజీవ్ తలకు తీవ్రగాయం అయి అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వెంటనే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాపన్నపేటలో అయోధ్య అక్షింతల ఊరేగింపు

పాపన్నపేట, జనవరి 2, ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య శ్రీరామ మందిరం నుంచి మండలానికి సరఫరా అయిన అయోధ్య అక్షింతలను మంగళవారం గ్రామంలోని పురవీధుల గుండా రామనామ స్మరణ చేస్తూ భక్తి శ్రద్దల మధ్య ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచ గ్రామంలోని పురవీధుల గుండా గ్రామంలోని ఈశ్వరాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, నాయకులు రాజేశ్వర్‌గుప్త, నిటలాక్షప్ప, మల్లన్న, రాములు, కిష్టయ్య, కిషన్‌రెడ్డి, బాలరాజు, భూమాగౌడ్, నరేందర్‌రెడ్డి, ఉమా మహేశ్వర, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శేరిదామరగిద్దలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర

నాగల్‌గిద్ద, జనవరి 2, ప్రభాతవార్త: మండలంలోని శేరిదామరగిద్ద గ్రామంలో మంగళవారం అయోధ్య అక్షింతలను భక్తులు శోభాయాత్ర ద్వారా ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు.శివాజీ చౌక్‌నుంచి రామనామ స్మరణ చేస్తూ హనుమాన్ ఆలయానికి భారీ ఊరేగింపుగా చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పండరినాథ్, మారుద్రప్ప, మారుతి, సూర్య ప్రకాశ్‌రెడ్డి, చందు గణపతి, బస్వరాజ్, భద్రప్ప, శివకుమార్, రాజురెడ్డి, ప్రవీణ్, సంగు పాటిల్,, పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మునిపల్లి, జనవరి 2, ప్రభాతవార్త: మండలంలోని బుదేరా చౌరస్తాలో మంగళవారం ఉదయం టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యండి ఖంరోద్దిన్, మండల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా కౌన్సిలర్ గోవర్ధన్, నాయకులు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరేష్, వినయ్‌కుమార్, హేమసుందర్, శ్రీరామ్, అనురాధ, అరుణ కుమారి, కవిత, శరణమ్మ.పాల్గొన్నారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టిపిసిసి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని కలిసిన ఆపార్టీ సీనియర్ నాయకుడు జి.రమేష్, అంబటి అర్జున్, మండూరి సాంబశివరావు, గంగపుత్ర రాజన్న, టి.విజయ్‌కుమార్

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన శరత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛ ం అందజేస్తున్న మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు కలిశారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జడ్పీచైర్మన్, మాజీ ఎమ్మెల్యేలు సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ఆనందం వ్యక్తం చేశారు. 2024 సంవత్సరంలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించి సంక్షేమ పథకాలను అర్హులకు వర్తింప జేయాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందని వారు ఆకాక్షించారు.

దావేద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్

దావేద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, జనవరి 2, ప్రభాతవార్త :
కొత్తూర్ మండలంలోని గూడూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైలారం జంగయ్య పెద్ద కుమారుడు దావేద్ అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్ తదితరులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ కుటుంబం లాంటిదని అందులో బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ఉపసర్పంచ్ దయానంద్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని వినతి

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:
మున్సిపాలిటీలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బుసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో పలు కాలనీల ప్రజలు మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనెల 1వ తేదీన రాత్రి కుమ్మరిబస్తీలో చిన్నబాలుడిపై దాడి కరచాయని తెలిపారు. పట్టణంలో పలు కాలనీల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ మహిళలు, చిన్నపిల్లలులపై ధాడులు చేస్తూ కరచి గాయపరుస్తున్నాయని తెలిపారు. దీంతో మున్సిపాలిటీలో పిల్లలు, మహిళలు భయట నడవడానికి జంకుతున్నారని కుక్కల సమస్య ను పరిష్కరించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు మల్లేశ్, రవీందర్, మాజీ వార్డుసభ్యులు దేవేందర్, చంద్రశేఖర్‌గుప్త, రహిముద్దిన్, నాయకులు అబ్దుల్ ఖయ్యూమ్, సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమీషనర్ సాబేర్‌ఆలీకి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

అయ్యప్పలకు అన్నదానం మోక్ష ప్రధాయని

-పూజల్లో పాల్గొన్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,తదితరులు

నందిగామ జనవరి2,ప్రభాతవార్త :

కఠిన ఉపవాస దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మోక్షప్రదాయని అని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.నందిగామ మండలంలోని అయ్యప్ప దేవాలయంలో మంగళవారం నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ హాజరై పూజల్లో ,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని,దైవారాధనతోనే ముక్తి మార్గ లభిస్తుందన్నారు.అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆయన అయ్యప్పని వేడుకున్నారు. అనంతరం అన్నదాన ప్రభు తోట రాజగోపాల్,మనోరమ దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు.ఈ వేడుకల్లో గురుస్వాములు బి.సుదర్శన్ గౌడ్,వడ్ల రాజు,మల్లేష్ యాదవ్,గంగిశెట్టి మురళి,తోట యశ్వంత్,కార్తీక తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న గుర్రం కేశవులు

ఆమనగల్లు, డిసెంబర్02, ప్రభాతవార్త:

సుధీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యలకు పరిష్కారించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కాంగ్రేస్ నేత గుర్రం కేశవులు మంగళవారం కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న కేశవులు ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి కసిరెడ్డి గెలుపుపై అభినందలు తెలిపారు. అనంతరం ఆమనగల్లును వేధిస్తున్న పలు సమస్యలను ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్యతో కలిసి కేశవులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవిని మార్యదపూర్వకంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రేస్ నాయకులు ఉన్నారు.

మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శిగా హరిశంకర్

ఎమ్మెల్యే మల్లారెడ్డిని సన్మానిస్తున్న హరిశంకర్

ఘట్‌కేసర్ జనవరి 2, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శిగా బర్ల హరి శంకర్ నియమితులయ్యారు. ఈమేరకు మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ మంత్రి-మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు హరిశంకర్‌ను బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం హరి శంకర్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన బర్ల రాధాకృష్ణను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో గత కొంతకాలంగా ఆపదవి ఖాళీగా ఉంది. పార్టీ వ్యవహారాలు, సమాచారం, కార్య క్రమాల నిర్వహణకు అధ్యక్షుడు బండా రి శ్రీనివాస్‌గౌడ్‌పై పనిభారం పడుతుండటంతో ఎమ్మెల్యే ఆదేశాల తో మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్న హరిశంకర్ ను మున్సిపల్ ప్రధానకార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా తనను పదవిలో నియమించడానికి సహకరించిన ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు మున్సిపల్‌చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్‌లకు హరి శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

బీఆర్ఎస్‌కు సింగిల్ విండో చైర్మన్ రాజీనామా

కొందుర్గు, జనవరి 2, (ప్రభాతవార్త) :

భారత రాష్ట్ర సమితి పార్టీకి స్థానిక సింగిల్ విండో చైర్మన్ చిట్టెం దామోదర్‌రెడ్డి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం విండో కార్యాలయంలో తన ఛాంబర్‌లో ఏరానపటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆహంకరం వల్లనే ఓడిపోయిందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఆ పార్టీకి నాయకుడు లేరని, ఇక భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు మనుగ ఉండదని గమనించి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేదావులు, న్యాయనిపుణులు, పత్రికా సంపాదకులు సలహాలు సూచనల మేరకు ప్రజలకు మంచి పాలన అందించటానికి అడుగులు వేస్తున్నందున ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమైనట్లు ఆయన తెలిపారు. త్వరలో అనుచరులతో మాట్లాడి అందరం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మండల ప్రజలకు సేవాలందిస్తామని అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి

చాకలిధని గుట్ట తండాలో ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ రాజు నాయక్ తదితరులు

దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్

దరఖాస్తు పత్రాలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

అర్హులందరికి సంక్షేమ పథకాలు

నందిగామ మండలంలో

నందిగామ జనవరి2,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని లబ్ధి పోందాలని నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ సూచించారు. నందిగామ మండలం వెంకమ్మగూడలో మంగళవారం సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు....ప్రజల ఇబ్బందులను తొలగించడం కోసం ప్రజాపాలన ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈదులపల్లిలో సర్పంచ్ స్వామి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించారు.చాకలిధనిగుట్ట తండాలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామ సభలో అభయాస్తం ద్వారా ఆరు గ్యారంటీలకు గిరిజనులు నుండి దరఖాస్తులు స్వీకరించారు.గ్రామపంచాయతీలో స్థానికేతరులు కొందరు ఆన్‌లైన్ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డును నమోదు చేసుకున్నారని అలాంటి వాటిని తక్షణమే తొలగించాలని డిప్యూటి తహసీల్దార్ లక్ష్మయ్యను స్థానిక గిరిజన నాయకులు మొరపెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గోపాల్,ఆర్ఐ రోజా,చేగూరు సింగిల్ విండో చైర్మన్ అశోక్,చాకలి గుట్ట తండా ఉప సర్పంచ్ విస్లావత్ రాణి,వైద్యాధికారి డాక్టర్ చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస చారి,జూనియర్ అసిస్టెంట్ సతీస్,వార్డు సభ్యులు చందర్,గణేష్ రవి,నాయక్,నాయకులు తుల్జా నాయక్,కిషన్ నాయక్,తులసి రామ్ చౌహాన్,పాతలావత్ శ్రీను నాయక్,రూప్‌సింగ్ రామ్మోహన్,జెట్టావత్ నరేష్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,పరశురాం,ఎం.రవి నాయక్,పాండు నాయక్,సోమ్లా నాయక్,కారొబార్ శ్రీను నాయక్,ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో...

షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం ఇస్తున్న గ్యారంటి పథకాలు అర్హులైన అందరికి అందుతాయని షాబాద్ తహసీల్దార్ చిన్నప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో అనురాదతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాపాలనలో భాగంగా ఈనెల 6వ తేది వరకు దరఖాస్తులు తీసుకుంటామని, అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అస్మత్‌బేగం, నాయకులు పామెన నర్సింలు, అయూబ్, ఆశ్వక్‌అలీ, పంచాయతీ కార్యదర్శి ఆశోక్ తదితరులు ఉన్నారు.

కొత్తూర్ మండలంలో...

కొత్తూర్, జనవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. కాం గ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తూర్ మండలంలోని గూడూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుదర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం దొరల పాలన నుంచి విముక్తి చెందిన ప్రజలు పరిపాలించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 6 పథకాలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఏ పథకానికి ఎవరు అర్హులు తేల్చటానికి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాల్లో ఉండే నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, ప్రభాకర్, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, పద్మారావు, దర్శన్ తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

-మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్

శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలు అందజేస్తున్న ధరఖాస్తుల తీరును వారు పరిశీలించి అధికారులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ ఎం.సుధీర్‌రెడ్డి, తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారం చేపట్టిన వెంటనే 6గ్యారంటీ పథకాల అమలుకు కార్యచరణ చేపట్టిందని ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తుందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవటానికి ధరఖాస్తులు అధికారులకు అందజేయాలన్నారు. ధరఖాస్తులను ప్రజలకు ఉచితంగ అందజేయాలని, వారు ఫారాలను నింపించి స్వీకరించాలన్నారు. ప్రజలందరికి ప్రజాపాలన ధరఖాస్తులు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగ అమలు చేయటానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు గుర్క

అలియాబాద్‌లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ధరఖాస్తులను స్వీకరించిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,ఎంపిడిఓ జి.వాణి,పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కుమార్‌యాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి కె.అశోక్, ఎంపిడిఓ జి.వాణి, ఎంపిఓ మంగతాయారు, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, వైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు వంగ లక్ష్మారెడ్డి, ఎన్.విష్ణుగౌడ్, గాదె వెంకటేశ, పలువురు వార్డుసభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ దంపతులు

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న జడ్పీటీసీ దంపతులు.

షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్ దంపతులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డిలకు సహితం పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు కోరుకున్న ప్రజా పాలన మొదలైందని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించడానికిని కృషి చేస్తున్నారని వారు కొనియాడారు. రాబోయే నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉడాలని ఈ సందర్భంగా వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాం సుందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రవణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీ దరఖాస్తులు స్వీకరణ

ఆదిభట్ల జనవరి2,ప్రభాతవార్త :

ఆదిభట్ల మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల అమలులో భాగంగా దరఖాస్తుదారుల నుండి పత్రాలను కౌన్సిలర్ మరి నిరంజన్ రెడ్డి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని లబ్ధిదారులకు న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.ఇది ప్రజల ప్రభుత్వమని అర్హులైన ప్రజలందరికి న్యాయం జరుగుతుందని అన్నారు.ఇంకా మూడో రోజులే మిగిలి ఉండడంతో అర్హులైన వారందరూ ఆ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిగల రాజు,నాయకులు పల్లె సాయిబాబా గౌడ్,వెంకటయ్య,నరసింహ,జి.శేఖర్,పల్స రవీందర్, రాజభద్ర,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

-జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జీఓస్ నాయకులు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ నాయకులు నూతన సంవత్సర సంబరాలు జరుపుకుని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను కలిసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 2, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం సందర్భంగ జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తూ కేక్‌ను కట్ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామిని, జడ్పీ సిఇఓ దేవసహాయంను, డిపిఓ రమణమూర్తిని, పలువురు జిల్లా అధికారులను టిఎన్‌జిఓస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి టిఎన్‌జిఓస్ నాయకులు సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు రవి ప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు జనవరి నెల 5వ తేదీలోగ వేతనాలు ఇస్తామని ప్రకటించటం సంతోషకరమన్నారు. సకాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వేయాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు అందజేయాలని కోరారు. సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల కోరికలు, సమస్యలు కూడ తీరుస్తారన్న ఆశాభావాన్ని రవిప్రకాశ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం సభ్యులు పాలు బైయి ఈశ్వర్, కార్యదర్శి భరత్, అసోసియేట్ ప్రసిడెంట్ శామ్యూల్, కోశాధికారి శేషసాయి గిరికాంత్, ఉమెన్స్ ప్రసిడెంట్ శ్రీదేవి, నాయకులు చాంద్, పారి జాతం, పద్మ, అన్నపూర్ణ, భాస్కర్, శ్రీనివాస్, అరుణ, జేమ్స్‌దాస్, రాంరెడ్డి, అనిత, శ్రీనివాస్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కొడంగల్, జనవరి 2ప్రభాతవార్త

అభివృద్ధిలో భాగంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి(కడా) ఏర్పాటుతో పాటు ప్రతే్యకాధికారిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు యువజన కాంగ్రేస్ అద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.మంగళవారం కడా అధికారి వెంకట్‌రెడ్డి విధుల్లో చేరడంతో యువజన కాం గ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,ఓయూ యువజన కాంగ్రేస్ నాయకులు రెడ్డిశ్రీనివాస్‌ల అద్వర్యంలో యువజన కాంగ్రేస్ నాయకులు పెద్ద సంఖ్యలో కొడంగల్ ప్రధాన చౌరస్తాకు చేరుకున్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అక్కడే సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతు సీఎం స్వంత నియోజకవర్గం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటి(కడా) ఏర్పాటుతో డిప్యూటీ కలెక్టర్‌ను నియమించడం హర్షణీయమన్నారు.ప్రతే్యకాధికారి పర్యవేక్షణలో కొడంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతు రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మారడం ఖాయమన్నారు.కొడంగల్‌కు పరిశ్రమల ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాల కల్పన,విద్యా సంస్థల ఏర్పాటుతో 69జీఓ ద్వారా సాగునీరు,రైల్వేలైన్ తదితర అభివృద్ధి పనులతో కొడంగల్ రూపురేఖలు మారనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన యువజన నాయకులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యువజన కాంగ్రేస్ నాయకులు

లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

కత్తి వెంకటస్వామిని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

షాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :

లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మెన్ కత్తి వెంకటస్వామి తెలిపారు. మంగళవారం నగరంలోని ఆయన నివారంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గంగపురం ఆంజనేయులుగౌడ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

శంకర్‌పల్లి పిఏసిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

శంకర్‌పల్లి, జనవరి 02 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి పిఏసిఎస్ క్యాలెండర్‌ను మంగళవారం నాడు పాలకవర్గం సమావేశమై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బద్దం శశిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు డి.సంజీవరెడ్డి, పాలకవర్గం సభ్యులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ఎం.అనంతయ్య, ఎం.పాండు, ఆర్ మహేందర్‌రెడ్డి, పి.శారద, ఇంద్రసేనారెడ్డి, హెచ్ పద్మమ్మ, సెక్రటరీ కె.రామ్‌రెడ్డి, సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి పిఏసిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పాలకవర్గం

21న గట్టుమైసమ్మ జాతర

-ఏర్పాట్లపై సమీక్ష

మైసమ్మగుట్ట దేవస్థానంలో జాతర ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఈఓ భాగ్యలక్ష్మి

ఘట్‌కేసర్, జనవరి 2, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో ఈనెల 21 గట్టుమైసమ్మ జాతర నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, కులసంఘాల నేతలు నిర్ణయించారు. మైసమ్మగుట్ట దేవస్థానం కార్యాలయ ఆవరణలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవస్థానం ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి జాతర నిర్వహణపై ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, పనిబాటల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే ఆదివారం (జనవరి 21)న శ్రీగట్టుమైసమ్మ అమ్మవారి జాతర నిర్వహించాలని నిర్ణయించి చేయాల్సీన ఏర్పాట్లపై చర్చించారు. జాతరకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కులసంఘాల ప్రతినిధులు సహకరించాలని ఈఓ కోరారు. ఈసమావేశంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, మాజీ ఆలయ ధర్మకర్తలు బొక్క జం గారెడ్డి, నాయకులు బర్ల హరిశంకర్, నారాయణ, బిక్షపతి, అంజనేయులు, జగన్, శేఖర్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల చెంతకు అయోధ్య రాముని అక్షింతలు

అక్షింతలకు మంగళహారతి పడుతున్న భక్తురాలు కోట్ల సునీత

ఆమనగల్లు, జనవరి02, ప్రభాతవార్త:

అయోధ్య రాముల వారి పవిత్రమైన అక్షింతలు భక్తుల చెంతకు చేరుతున్నాయి. హిందూ సంఘాల నేతలు, శ్రీరాముని భక్త బృందం ఇంటింటికి తిరుగుతూ అంక్షింతలను భక్తులకు పంపిణి చేస్తున్నారు. మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు శివాలయం కాలనీలో మంగళవారం కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్, దొంతు సత్యనారాయణ, నారాయణగౌడ్, కోట్ల వెంకటేశ్, చలివీమల పెంటయ్య, మనోహర్‌లు ఇంటింటికి తిరుగుతూ అంక్షితలు పంపిణి చేశారు. శ్రీరామనామం జపిస్తూ అంక్షితలు పంపిణి చేయగా, మహిళలు మంగళ హారతులు చేబూని ఎదురేగి రాములోరి అక్షింతలకు స్వాగతం పలికారు. అంక్షితల పంపిణి, శ్రీరామనామ జపంతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. అలాగే జనవరి 22న అయోధ్యలోని రామమందిరంలో రామ్‌లీలా విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో భక్తులు అనుసరించవలసిన పలు విషయాలను వీరు భక్తులకు తెలియజేశారు. ఆరోజు పండగ వాతావరణంలో అక్షింతలు, జ్యోతులు వెలిగించి శ్రీరామున్ని తలచుకోవాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

చౌడపూర్ జనవరి2,ప్రభాతవార్త :

మండల పరిధిలోని వీరాపూర్,మక్తవెంకటాపూర్ గ్రామాల్లో వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ....మహిళలకు ఉచితంగా ఉజ్వల గ్యాస్,ఉచిత రేషన్ బియ్యం,ముద్ర లోన్స్,ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన స్కీం ప్రతి సంవత్సరం 342 రూపాయలు కట్టడం వలన 2 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం 10లక్షల రూపాయలు,అదేవిధంగా ప్రతి రైతుకు ఏడాదికి రూ.6వేలు,డ్వాక్రా మహిళలకు వడీ రుణాలు,ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్నాయని,అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ అనంతరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజశేకర్,హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్,రాజు నాయక్,జ్యోతి, జనార్ధన్,నరసింహులు,శివాజీ,తదితరులు పాల్గొన్నారు.

కడా ప్రత్యేకాధికారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కడా ప్రత్యేకాధికారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కొడంగల్,జనవరి 2ప్రభాతవార్త

కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అధారిటి(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.కడా ప్రత్యేక అధికారిగా నియమితులైన డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి మంగళవారం కొడంగల్‌కు రావడంతో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,కాం గ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అసీఫ్‌ఖాన్,శ్రీనునాయక్, శంకరయ్య, కిషన్ నాయక్,రాజునాయక్ తదితరులు ప్రత్యేకాధికారిని కలిశారు.

శ్రీవారి ఆలయంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి శ్రీదేవి పూజలు

-వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

కొడంగల్,జనవరి 2ప్రభాతవార్త

పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్దిక కార్యదర్శి శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం కొడంగల్‌లో ప్రజాపాలన కార్యక్రమం పరిశీలన నిమిత్తం కొడంగల్‌కు విచ్చేసిన అమె జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కలిసి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ధర్మకర్తలు ఆలయ మర్యాదలతో వేద మంత్రోచ్చరణల మద్య స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అమెను ఆశీర్వదించారు.ఆలయ విశిష్టత గురించి ధర్మకర్తలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కొడంగల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని 6వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్,వెంకట్‌రెడ్డి,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో వాణిజ్యవన్నుల శాఖ ఆర్దిక కార్యదర్శి శ్రీదేవి

మోత్కుపల్లి గ్రామంలో ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహశీల్దార్ ఆశాజ్యోతి



ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

సమావేశంలో పాల్గోన్న నాయకులు



దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అర్హులైన వారికి ఆరు గ్యారంటీ పథకాలు

కోట్‌పల్లి మండలంలో..

కోట్‌పల్లి,జనవరి 02, ప్రభాతవార్త; కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన వాటికి అర్హులైన వారు ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు ప్రజా పాలనలో స్వీకరించడం జరుగుతుందని తహశీల్దార్ ఆశాజ్యోతి అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్, మోత్కుపల్లి గ్రామాల్లో ప్రజా పాలనలో ప్రజల నుంచి మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం ద్వారా వచ్చిన వాటిని నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. ఈనెల 6, వరకు ప్రజా పాలన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక కుటుంబం దరఖాస్తులు చేసుకోవాలని అమె పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో బార్వాద్ సర్పంచు వెంకటేష్‌యాదవ్, మోత్కుపల్లి సర్పంచు పి, పాండురంగారెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి పి, నర్సింహారెడ్డి, ఉప సర్పంచు సురేష్, మండల విద్యాధికారి చంద్రప్ప, లైన్‌మెన్ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ బాగ్యలక్ష్మి, ఏఈఒ నర్మద, సీసీ గణేష్, కారబార్ అశోక్, ఆశా వర్కర్లు, పోలీసు సిబ్బంది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

నేడు ప్రజాపాలనలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం, రాంపూర్ గ్రామాల్లో బుధవారం నాడు ఉదయం 8, గంటల నుంచి 12, గంటల వరకు మధ్యాహ్నం, 2, గంటల నుంచి సాయంత్రం 6, గంటల వరకు ప్రజా పాలనలో ఉంటుందని గ్రామస్థులు ప్రజలు గమానించి మీ గ్రామాల్లో ఉన్న గ్రామ పంచాయతీల వద్దకు వచ్చి ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలని అమె పేర్కోన్నారు,

బంట్వారం మండలంలో...

బంట్వారం,జనవరి 02, ప్రభాతవార్త; తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హమీలో భాగంగా గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఎంపీపీ ప్రభాకర్ అన్నారు. మంగళవారం నాడు నాగ్వారం, మంగ్రుస్‌పల్లి, గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. గ్రామంలో ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని అయన పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు సంగమేశ్వర్ రాధాక్రిష్ణగౌడ్, వెంకటయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు, అధికారులు తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఇంచార్జీ ఎంపీడీఒ సుశీల్‌కుమార్ షిండే, తదితరులు పాల్గోన్నారు.

మర్పల్లి మండలంలో..

మర్పల్లి జనవరి 2 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలు అందుతాయని ప్రజా పాలనలో అందరు దరఖాస్తు చేసుకోవాని కాంగ్రేస్ నాయకులు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు రవెందర్,నాయకులు సంజీవరెడ్డి, సుభాస్‌యాదవ్‌కలీమొదీన్,రాములుయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లిగుండ్ల, గుండ్లమర్పల్లి, భుచన్‌పల్లి,దమస్తాపూర్ గ్రామాల్లో ప్రజా పాలన నిర్వహించారు కాంగ్రేస్ నాయకులు ప్రజా పాలనను సందర్శించారు ఈకార్యక్రమంలో నాయకులు దివాకర్,పాండు, శేకర్ యాదవ్,పాండు రంగారెడ్డిప్రభాకర్ మదుకర్‌రెడ్డి చంద్రన్న పలువురు నాయకులు పాల్గోన్నారు.

పెద్దేముల్ మండలంలో...

పెద్దేముల్, జనవరి 2, ప్రభాతవార్త: ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పీసీసీ ప్రధానకార్యదర్శి, జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జడ్‌పిటిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారేంటీ పథకాలను 100 రోజుల్లో పూర్తిచేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ కసరత్తు ప్రారంభించిందని అన్నారు. అర్హులం దరికి సంక్షేమ పథకాలు అందుతాయని, అందుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్ సర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామసభల తీరును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

శామీర్‌పేట, జనవరి 2, ప్రభాతవార్త

ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామ సభల తీరును, సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తుల స్వీకరణను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్, నారాయణపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పర్యటించి పరిశీలించారు. ప్రజలు ధరఖాస్తులు చేసుకోవటానికి ఏర్పాటు చేసిన కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం 6గ్యారంటీ పథకాలను అమలు చేయటానికి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ది కొరకు అత్యంత ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డులు లేని వారు కూడ ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ధరఖాస్తుఫారాలను తప్పులు లేకుండ నింపి అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎన్.శిల్పయాదగిరి, యు.రాంచంద్రయ్య, ఎంపిడిఒ వత్సలాదేవి, తహసీల్దారు వాణిరెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపూర్ గ్రామాన్ని సందర్శించి ప్రజాపాలన తీరును పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న సర్పంచు రాంచంద్రయ్య, అధికారులు,సిబ్బంది

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే శంకర్

ఉప ముఖ్యమంత్రిని కలిసి సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్, జనవరి 2, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మంగళవారం సాయంత్రం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో ఉపముఖ్యమంత్రిని, అదేవిధంగా మరో మంత్రి పొనం ప్రభాకర్‌ను సహితం కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి గురించి ఉపముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని ఆయన మీడియాకు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం జరగాల్సిన పనుల గురించి, అవసరమైన నిధుల గురించి పూర్తిగా వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.

ప్రజా ఆమోదయోగ్యమైన పాలన అందిస్తాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 02,(ప్రభాతవార్త):

ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం.. అందేచేత ప్రజా ఆమోదయోగ్యమైన పాలన అందిస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం పీర్జాపూర్ గ్రామంలో ప్రజా పాలన అభయ హస్తం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తీసుకు విచ్చిందనని, ఎన్నికల ముందు ఎదైతే ప్రజలకు హమి ఇచ్చామో అది నెరవేర్చడంలో భాగంగానే ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అర్హులైన వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రజలు, అధికారులు గత పాలకుల హయాంతో ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల తెలంగాణ చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ కాలం అలా ఉండదని, పేదలకు సంక్షేమం అందించడమే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం, సేవకులుగా పనిచేస్తాం.ప్రజలు మెచ్చే ప్రభుత్వం అంటె ఎట్లా ఉంటతో గత పాలకులకు గుర్తు చేస్తామన్నారు. నేను సేవకుడిని మాత్రమే.. ప్రజల అవసరాలను గుర్తించి పనిచేయడానికే ఎమ్మెల్యేగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఒ వెంకటమాధవరావు, తహసీల్దార్ విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, సర్పంచి సత్యమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ఏపీయం రామస్వామి, ఎంపీఒ విజయ్‌కుమార్ పాల్ నాయకులు శ్యామ్‌సుందర్ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ రెడ్డి, చంద్రశేఖర్, రజిత, ఆయా గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకోవాలి : జడ్పీ చైర్మన్

ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 2, ప్రభాతవార్త:

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన కేంద్రాన్ని జడ్పీ చైర్మన్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య జడ్పీ సీఈవో బి. దేవసహాయం, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలనలో అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక అధికారులపైనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, గ్రామ ఉప సర్పంచ్ అబేదా బేగం, స్థానిక నాయకులు బద్దం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరిస్తాం

-ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

-పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

చౌడపూర్ జనవరి2,ప్రభాతవార్త :

మండలం పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం,విఠలాపూర్,వీరాపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించారు.విఠలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం చౌడపూర్ తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వీరాపూర్ గ్రామంలో ప్రజల నుంచి 5 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంతో పాటు ఐదు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత పాలకులు రాష్ట్రంలో 6 లక్షల కోట్లపైగా అప్పులు చేసి రాష్ట్ర ఖజానా ఖాళీ చేశారని అక్రమార్కులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లబిస్తుందని ప్రజలు 5 గ్యారంటీ పథకాల కొరకు ఆరవ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని ,అందరికి పథకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యహరిచంద్ర ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,తహసీల్దార్, ప్రభులు, అధికారులు ఉమేష్,ఉపేందర్,లింగప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,సలీం, దామోదర్ రెడ్డి,వెంకటయ్య,శివరాం నాయక్,మాసయ్య,వీరారెడ్డి,ఉమాపతి,సువర్ణ మల్లేష్,మధుసూదన్ రెడ్డి,యువ నాయకులు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులు సాధించాలి

-జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యసాయాధికారి గోపాల్

కొడంగల్,జనవరి 2ప్రభాతవార్త : రైతులు వరి ధాన్యం సాగులో అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ అన్నారు.మంగళవారం కొడంగల్‌కు చెందిన ఓంట్రేడింగ్ నిర్వహకులు అనంద్‌లాహోటీ అద్వర్యంలో పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో రైతు సదస్సును నిర్వహించారు.సదస్సుకు హాజరైన జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతు వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మెలకువలు,సస్యరక్షణ చర్యల గురించి నిపుణులతో అవగాహన కల్పించారు.రైతులు ఎకరాకు వంద బస్తాల దిగుబడి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.వరిపైరుకు అవసరమైన పోషకాలను అందిస్తే ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందన్నారు.రైతులు వారి ఇష్టం వచ్చినట్లు యూరియా,డీఏపీ క్రిమిసంహారక మందులు వాడరాదన్నారు.వ్యవసాయాధికారులను సంప్రదించి తగిన మోతాదులో మందులను వాడాలన్నారు.అలాగే విత్తన దశ నుంచి కోతకు వచ్చే వరకకు రైతులు పైరును కాపాడుకోవాలన్నారు.జిల్లాలో పెద్దగా సాగునీటి వనరులు లేవన్నారు.రైతులు చెర్వులు,కుంటలు,బోర్ల కింద వరి సాగు చేస్తున్నారని తెలిపారు.కష్టపడి వ్యవసాయ చేస్తునా న్నరని అన్నారు.రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అనంతరం అధిక దిగుబడులు సాధించిన రైతులతో మాట్లాడించారు.కార్యక్రమంలో జియో లైఫ్ చేర్మేన్ వినోద్‌లాహోటీ, వ్యవసాయాధికారులు, సీనియర్ సిటిజన్‌లు గౌరారం నర్సింహారెడ్డి,నాజీఖాన్‌పల్లి నర్సింహారెడ్డి,కోట్రికె శ్రీనివాస్‌గుప్త,రతన్‌లాల్ లాహోటీ,శీలాదేవిలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆసిఫ్ అలీ

ఆమనగల్లు జనవరి2,ప్రభాతవార్త :

సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ మర్యాపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్లాలేని ప్రజాపాలనకు సంబంధించిన ఆరు గ్యారంటీల పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని సూచించారని అన్నారు.ప్రజలు ఎలాంటి అపోహలు ఆందోళన పడకుండా చూడాలని అన్నారు.ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని అన్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో గెలిచి కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని కోరారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

-బిజెపి మండల అధ్యక్షుడు సందీప్ కుమార్

కేంద్ర ప్రభుత్వ పథకాలను అవగాహన కల్పిస్తున్న అధికారులు, నాయకులు

పెద్దేముల్, జనవరి 2, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినీయోగం చేసుకోవాలని మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్, నాగులపల్లిలో భారత ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సందర్భంగా హెల్త్ క్యాంపు నిర్వహణ, ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తులు, పిఎం సురక్ష, పిఎం జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యెజన తదితర పథకాలను మత్స్య పరిశ్రమ, ఐకేపి, ఆరోగ్య శ్రీ, టీబి, అగ్రికల్చర్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ బరోడా మేనేజర్ ప్రవీన్, మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్, జిల్లా బిజేవైఎం కార్యదర్శి రమేష్ సాగర్, ఇండియన్ గ్యాస్ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.